# నాన్ లోకల్ హటావో..

- లోకల్ బచావో..
- సుగ్గి గాళ్లతో జాగ్రత్త
- అభివృద్ధిని చూసి పట్టం కట్టండి
- ఎమ్మెల్యే హన్మంత్‌షిండే
- జుక్కల్ మండలంలో జోరుగా ఎన్నికల ప్రచారం



ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి హన్మంత్‌షిండే

నిజాంసాగర్, నవంబర్ 9: నాన్ లోకల్ హటావో.. లోకల్ బచావో అంటూ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే జుక్కల్ మండలంలోని కేమ్రాజ్‌కల్లాలి, మహ్మదాబాద్ గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల మహిళలు మంగళహారతులతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఓటర్లను ఉద్దేశించి షిండే మాట్లాడారు. తాను జుక్కల్ మండల బిడ్డనని, ఈ ప్రాంత సమస్యలు తెలిసిన వ్యక్తిని కావున మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. మరో మారు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మిగిలిన పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికలు రాగానే ఓట్ల కోసం వచ్చే సుగ్గి నాయకుల మాటలు నమ్మొద్దన్నారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో నియోజకవర్గంలో జూనియర్, డిగ్రీ కాలేజీలు, పిట్లం, బిచ్కుంద మండలాల్లో వంద పడకల దవాఖాన, డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేశామని, రూ.476 కోట్లతో 40వేల ఎకరాలకు సాగు నీరు అందించే నాగమడుగు మత్తడి నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రూ.200 ఉన్న పింఛన్‌ను రూ.2000 వేలకు పెంచామని, దివ్యాంగులకు ప్రస్తుతం రూ.నాలుగు వేల పింఛన్ అందిస్తున్నామని తెలిపారు. మరో మారు అధికారంలో వస్తే పింఛన్ రెండు వేల నుంచి మూడు వేలకు, దివ్యాంగులకు నాలుగు వేల నుంచి విడుతల వారీగా రూ.ఆరు వేలకు పెంచుతామని తెలిపారు. రైతుబంధు కూడా ఎకరాకు రూ.16వేలకు పెరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నీలూ పటేల్, మాదవ్‌రావు దేశాయ్, సాయాగౌడ్, శివానంద్, భానూగౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



హన్మంత్‌షిండేకు స్వాగతం పలుకుతున్న కేమ్రాజ్‌కల్లాలి గ్రామస్తులు



స్వాగత ర్యాలీలో పాల్గొన్న ప్రజలు



జుక్కల్ ఎమ్మెల్యే షిండే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న బీజేపీ నాయకులు

## బీఆర్ఎస్‌లో చేరిక

పిట్లం, నవంబర్ 9: మండలకేంద్రానికి చెందిన బీజేపీ నాయకులు బీఆర్ఎస్ జుక్కల్ ఎమ్మెల్యే అభ్యర్థి హన్మంత్ షిండే సమక్షంలో గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే షిండే పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో భాస్కర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



షిండేకు తిలకం దిద్దుతున్న మహిళ

# హన్మంత్ షిండేను భారీ మెజార్టీతో గెలిపించాలి



డోంగ్లీ మండలం కుర్లా గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

డోంగ్లీ, నవంబర్ 9: జుక్కల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి హన్మంత్ షిండేను గెలిపించాలని కోరుతూ మండలంలోని కుర్లా, ఎన్‌బురా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గురువారం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. 30న నిర్వహించే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి షిండేను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో పార్టీ మండల అధ్యక్షుడు శశాంక్ పటేల్, ఉపాధ్యక్షుడు ఆనంద్ పాటిల్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ దిగంబర్‌రావు పటేల్, విండో మాజీ చైర్మన్ నీలకంఠ్‌రావు పటేల్, అశోక్ పటేల్, సర్పంచులు మధుకర్ పటేల్, సూర్యకాంత్ పటేల్, నాయకులు హన్మంత్‌రావు పాటిల్, వసంత్‌రావు పాటిల్, ఉస్మాన్ పటేల్, అజర్ పటేల్, సద్దాం పటేల్, రాజు పటేల్, దబడె అశోక్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

***జోరుగా ప్రచారం..***

బిచ్కుంద, నవంబర్ 9: మండలంలోని పెద్దతక్కడ్‌పల్లిలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా షిండేను గెలిపించాలని కోరుతూ ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ అశోక్‌పటేల్, సొసైటీ చైర్మన్ నాల్చేర్ బాలు, పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రావు దేశాయ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాల్చేర్ రాజు, డాక్టర్ రాజు పాల్గొన్నారు.

***గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..***

పెద్ద కొడప్‌గల్, నవంబర్ 9: బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి హన్మంత్‌షిండే గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని కాస్లాబాద్ సర్పంచ్ శోభా భషప్పపటేల్ అన్నారు. ఎమ్మెల్యే షిండే తరపున గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఓటర్లకు వివరించారు. కారు గుర్తుకు ఓటేసి షిండేను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.



పెద్దకొడప్‌గల్ మండలం కాస్లాబాద్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ఏడో రోజు పది నామినేషన్లు

మద్నూర్, నవంబర్ 9: జుక్కల్ అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి ఎన్నికకు ఏడో రోజు గురువారం పది నామినేషన్లు దాఖలు అయినట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ముజీబ్ తెలిపారు. నామినేషన్లకు నేడు శుక్రవారం ఆఖరు రోజు అని, ఉదయం 11 నుంచి మూడు గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. నామినేషన్ కార్యాలయం వద్ద పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి హన్మంత్‌షిండేను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

### గిరిజన నాయకుడు బాబూసింగ్



మాట్లాడుతున్న గిరిజన నాయకులు

పిట్లం, నవంబర్ 9: జుక్కల్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి హన్మంత్‌షిండేను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని గిరిజన నాయకుడు బాబూసింగ్ అన్నారు. మండలకేంద్రంలో గురువారం గిరిజన నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నియోజకవర్గంలోని గిరిజన తండాలను హన్మంత్‌షిండే అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లారని అన్నారు. వాటిని తండావాసులకు తెలియజేసి హన్మంత్ షిండేను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. గిరిజన నాయకులు రవీందర్ నాయక్, నందూనాయక్, దేవారావు, గణపతి, రాజూజాదవ్, శ్రావణ్, ఉత్తమ్, అంబర్‌సింగ్, సంగ్రాం, తుకారాం, శంకర్, రూప్‌సింగ్, చందు, శ్రీనివాస్, గోపాల్, కాశీరాం, సవాయిసింగ్ తదితరులు పాల్గొన్నారు.